జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 1, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# కొండ విజయ్ మార్ కు అవార్డు

**- అవార్డు అందజేసిన రీజియన్ చైర్మన్ రమణ**




శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి): కొండ విజయ్ కు లయన్స్ క్లభ్ ఆవార్డు ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ద్వారా ఏంతో మంది కడుపు నింపుతున్న లయన్స్ క్లభ్ ఆఫ్ హైద్రాబాద్ అద్యక్షుడు కొండ విజయ్ కుమార్ లయన్స్ క్లభ్ 324 డి రీజియన్ చైర్మెన్ రమణ అవార్డు అందజేశారు.శనివారం హుడా కాలనీ లోని హోప్

వివరాలు 2లో..



## ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే..

# చర్యలు తప్పవు

- ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ బ్యాగులు వినియోగించాలి
- అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య
- అత్తాపూర్ లోని వారాంతపు మార్కెట్లో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించిన జిహెచ్ఎంసి అధికారులు

రాజేంద్రనగర్, జనవరి 31 (ప్రజా జ్యోతి) ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు తప్పవని అత్తాపూర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య హెచ్చరించారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్ పరిధిలో వారాంతకం మార్కెట్లో పరిశుభ్రత మరియు ప్లాస్టిక్ వినియోగం పై సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఆదేశాలతో డిపిఓ స్వాతి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగము విక్రయాలపై జిహెచ్ఎంసి అధికారులు కూరగాయల విక్రయ షాపులు, వివిధ వ్యాపార సముదాయాల

వివరాలు 6 లో..

# అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే మల్లారెడ్డి జోరుగా ప్రచారం

- కాంగ్రెస్ ప్రభుత్వంపై నేర్చుకుపడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి
- బిఆర్ఎస్ తోనే అభివృద్ధి అంటున్న మల్లారెడ్డి

వివరాల6లో..



# శిల్పారామంలో హస్తకళ ఉత్సవ్ గాంధీ శిల్ప బజార్ ముగింపు

వివరాల5లో..



ఆసియా ఖండంలోని అతి పెద్ద జాతర

# సమ్మక్క సారక్క



# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




వికారాబాద్ ప్రతినిధి, జనవరి 31 (ప్రజా జ్యోతి): ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశి త లక్ష్యం మేరకు వేగవంతంగా పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వివరాల11లో..

# చిన్నారులు మహిళల భద్రతే ధ్యేయం

## - డిసిపి సృజన కరుణం






**శేరిలింగంపల్లి,జనవరి 31 (ప్రజాజ్యోతి)**: మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం 24.01.2026 నుండి 30.01.2026 వరకు పలు విస్తృత చర్యలు చేపట్టమని డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్ – లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 110 జెజె చట్టం కేసులు నమోదు చేసి 352 మంది పిల్లలను, అంటే 340 మంది బాలురను మరియు 12 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు . సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 138 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా,బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 42 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 47 పెట్టి కేసులు నమోదు కాగా,మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 27 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడిఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 22 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీటీం బృందాలు మానవ అక్రమ రవాణా,బాలల అక్రమ రవాణా,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు,మహిళలను నిరంతరం వెంబడించడం,భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 5821 మంది ప్రజలకు అవగాహన కల్పించామన్నారు .అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, సైబర్ హెల్ప్ లైన్ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో బండి రమేష్ సమీక్ష

## - రూ.10 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు ఆమోదం



**కూకట్ పల్లి, జనవరి 31 (ప్రజా జ్యోతి)** : కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను మూసాపేట్ లోని కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై రమేష్ ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. రూ. 10 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి ఆమోదించింది. ఈ మేరకు పలు డివిజన్ల లో చేపట్టాల్సిన పనులను జనరల్ కమిషనర్ కు రమేష్ వివరించారు. జోనల్ కార్యాలయం నుంచి మూసాపేట చౌరస్తా వరకు రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభించనున్నారు . ఈ సందర్భంగా ఇల్లు స్థలాలు కోల్పోయే వారికి జిహెచ్ఎంసి నుంచి నష్టపరిహారాన్ని త్వరలోనే అందించనున్నట్టు వారు తెలిపారు. భరత్ నగర్ లో నిర్మించనున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఆంజనేయ నగర్, గోపాల్ నగర్, సిక్స్ ప్లేస్ పార్కుల్లో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం తెచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్

## - నోటీసులు గోడ కట్టించి మాజీ ముఖ్యమంత్రిని అవమానిస్తున్నారు
## - కాంగ్రెస్ పాలన రజాకార్ల పాలన
## - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జనవరి 31(ప్రజా జ్యోతి)** :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ఎవరు గొంతు ఎత్తితే వారిపై కక్షపూరితంగా కేసులు పెడుతున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని, ఇద్దరు మంత్రులు సమ్మక్క, సారక్క కి ఆహ్వానం ఎర్రవల్లి ఫాం హౌస్ లో ఇచ్చినప్పుడు కెసిఆర్ ని సిట్ విచారణ అక్కడ చేస్తే తప్పు ఏంటో అర్థం కావడం లేదు అని ప్రశ్నించారు. అధికారులు నోటీసులు గోడకు అంటించి పోయారని, ఒక మాజీ ముఖ్యమంత్రి నీ అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతున్నారు,కుటుంబాలలో చిచ్చు పెట్టారు అని అన్నారు. ఎవరు మాట్లాడితే వారిపై కాంగ్రెస్ పార్టీ కేసులు నమోదు చేస్తున్నారని, ప్రజల కు ఇచ్చిన హామీలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారు అని, కాంగ్రెస్ పాలన రజాకార్ల పాలన తలపిస్తుంది అని ఎద్దేవా చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన వారికి గుణపాఠం చెప్పేరోజు వస్తుంది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొండ విజయ్ మార్ కు అవార్డు

## - అవార్డు అందజేసిన రీజియన్ చైర్మన్ రమణ




**శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి)**: కొండ విజయ్ కు లయన్స్ క్లభ్ అవార్డు ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ద్వారా ఏంతో మంది కడుపు నింపుతున్న లయన్స్ క్లభ్ ఆఫ్ హైద్రాబాద్ అద్యక్షుడు కొండ విజయ్ కుమార్ లయన్స్ క్లభ్ 324 డి రీజియన్ చైర్మెన్ రమణ అవార్డు అందజేశారు. శనివారం హుడా కాలనీ లోని హోప్ కార్యాలయంలో లియోన్ రమణ ఆవార్డును కొండ విజయ్ కి అందచేశారు. పేద ప్రజల కు తనవంతుగా భోజనం అందచే య హా లనే ఆలోచనతో గత మూడున్నర సంవత్సరాలు గా ప్రతి శనివారం 2 వేలకు పైగా భోజనాలు అందచేయడం ఏంతో గొప్పదని తెలిపారు. సమాజం తమ వంతుగా ఏంతో కొంత సహాయం చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలిగితే సమాజం కు కొంత మేరకు ఉపయోగం అని రమణ తెలిపారు. లయన్స్ క్లభ్ ఆద్వర్యంలో ఆవార్డు ప్రకటించడం పట్ల కొండ విజయ్ సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తమ అన్నదాన కార్యక్రమాలు విస్తృతం చేయనున్మట్లు కొండ విజయ్ పేర్కొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ల ఆవిష్కరణ

## - ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జనవరి 31 (ప్రజా జ్యోతి)**: లోయర్ ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ భవన్‌లో శనివారం షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించి సమితి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా దళితులకు సంక్రమించిన హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన అవకాశాల ద్వారానే తాను ఎమ్మెల్యేగా ఎదగగలిగానని, దళిత హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. స్వయంగా తాను కూడా వివక్షను ఎదుర్కొన్నానని, చదువుకుని సమాజంలో గుర్తింపు ఉన్న తమలాంటి వారికే ఇలాంటి పరిస్థితి ఉంటే, పేద మరియు విద్యావంతులు కాని వారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. దళిత హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే శిధిలావస్థకు చేరిన అంబేద్కర్ భవన్ మరమ్మతులు, పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దృష్టికి ఈ అంశాన్ని స్వయంగా తీసుకువెళ్లి పూర్తి చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు, సుదర్శన్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకి రవీందర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జిల్లెలగూడ గాయత్రి నగర్ చౌరస్తా వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు అమావాస్య పుణ్య దినం సందర్భంగా అన్ని దానాల్లో అన్నదానం ఉత్తమమైనది అనే సంకల్పంతో ప్రతి అమావాస్యకు అన్నదానం చేయాలనే ఆలోచనలో గాయత్రి నగర్ చౌరస్తా వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ అమావాస్య రోజు అన్నదానం చేయడమంటే ఎంతో పుణ్యం కలుగుతుందని ఆ దేవదేవతలు ఆశీస్సులు అందరిపైనా ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో దండు మహేందర్ బాలకృష్ణ శ్రీనివాస్ రెడ్డి శేఖర్ ధనావత్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొండాపూర్ లోని సిఆర్ ఫౌండేషన్ ను సందర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





**శేరిలింగంపల్లి, జనవరి 31 (ప్రజాజ్యోతి):** సిపిఐ తెలంగాణ శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం శనివారం వారి కుటుంబ సభ్యులతో సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమాన్ని సందర్శించి పెద్దలను పరామర్శించారు. ఫౌండేషన్ ట్రెజరర్, వృద్ధాశ్రమం డైరెక్టర్ వి. చెన్నకేశవరావు వారికి స్వాగతం పలికి వృద్ధాశ్రమంలోని సదుపాయాలు చూపించారు. ఆశ్రమంలో నివసిస్తున్న సిపిఐ సీనియర్ నాయకులు ఐఎస్ రాజు, ఝాన్సీ దంపతులు, చెన్నమనేని వెంకటేశ్వరరావు, ఐదుకల్లు అరుణ కుమారి, ఎర్నేని సత్యం, స్వాతంత్ర్య సమరయోధుడు రామిరెడ్డి, తమ్మారెడ్డి తాన్య కుమారి, టి. రాజేందర్ రావు, తదితర ఆశ్రమ వాసులను నెల్లికంటి సత్యం వారి సతీమణి అన్నపూర్ణ, కుమార్తె చైతన్య లతో కలిసి పరామర్శించారు. అనంతరం సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్, సురవరం సుధాకర్ రెడ్డి లైబ్రరీ, చిల్డ్రన్స్ లైబ్రరీ, సిఆర్ పాలిక్లినిక్, డయాగ్నోస్టిక్ కేంద్రాలను, మహిళ సంక్షేమ కేంద్రాన్ని సందర్శించారు. సంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు లలిత వారికి అక్కడ నిర్వహిస్తున్న కోర్సులను వివరించారు.

### అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ,డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి డివిజన్ కుమ్మర సంక్షేమ సంఘం నాయకులు మరియు సంఘం పెద్దలతో కలిసి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కుమ్మర సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి మరియు స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలని వారు ఎమ్మెల్యే కోరడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి కార్యక్రమాలు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. అలాగే సరస్వతీ నగర్ కాలనీలో ట్రంక్ లైన్ కోసం తవ్విన రోడ్లను ప్యాచ్ వర్క్ లాగా కాకుండా, పూర్తిగా వేసేలా ఆదేశించాలని డివిజన్ భారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కాలనీవాసులు నర్రి వెంకన్న, రామాచారి, రంగారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గారిని కోరడం జరిగింది. అట్టి పనిని కాలనీ వారు కోరినట్లే పూర్తి చేయిస్తానని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని, నిధుల కేటాయింపు కూడా పూర్తయి పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలపడం జరిగింది.

## 18 వ వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

### - బీజేపీ అభ్యర్థి తెలుగు మనీషా శ్రీనివాస్





**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):** వార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని బిజెపి పార్టీ అభ్యర్థి తెలుగు మనీషా శ్రీనివాస్ తెలిపారు. శనివారం 18 వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధి చెందాలంటే బిజెపి పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వార్డులో ప్రతి కాలనీ లో సిసి రోడ్ల నిర్మాణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వీధి దీపాల ఏర్పాటు లాంటి మౌలిక సదుపాయాల ఏర్పాటు మొదటి లక్ష్యమన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్య పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. ప్రజాసేవ చేయడానికి బిజెపి పార్టీ అవకాశం ఇచ్చిందని సేవే లక్ష్యం అభివృద్ధి ధ్యేయంగా మీకోసం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మీ అమూల్యమైన ఓటును కమలం గుర్తుకు వేసి పారి మెజార్టీతో గెలిపిస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. బీజేపీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నా గెలుపు.. మీ అభివృద్ధి!

### -ప్రజాసేవకు ముందుంటా

### -ఎమ్మెల్యే సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా






**మేడ్చల్, జనవరి 31(ప్రజాజ్యోతి):** తన గెలుపు 9వ వార్డు ప్రజల గెలుపుగా తీర్చిదిద్దుతానని ఎల్లంపేట మున్సిపాలిటీ 9వ వార్డు సోమవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఎల్లంపేట్ పురపాలికలో 9వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేసేందుకు నిత్యం ప్రజల మధ్యన ఉండి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహకారంతో పనిచేస్తానని శనివారం మీడియాతో శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి అండదండలతో మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న తనను బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా 9వ వార్డు సోమారం స్థానిక ప్రజలు ఓటు వేసి గెలిపించాలని శ్రీనివాస్ నాయక్ అభ్యర్థించారు. ప్రజాసేవ చేసేందుకే మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచానని తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజల ఓటు వృధా కాకుండా నిత్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీనివాస్ నాయక్ అన్నారు.

**ఎమ్మెల్యే సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా**

బిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం పనిచేసిన తన సేవలను గుర్తించి ఎమ్మెల్యే మల్లారెడ్డి తనకు ఎల్లంపేట్ మున్సిపాలిటీ సోమారం 9వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో ఉంచడం చాలా సంతోషమని అన్నారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తన సొంత కొడుకుల భావించి 9వ వార్డులో తన గెలుపు ఎమ్మెల్యే మల్లారెడ్డి గెలుపుగా స్థానిక ఎమ్మెల్యే భావిస్తానని బానోత్ శ్రీనివాస్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అడుగుజాడల్లోనే ప్రజా సేవ చేస్తానని భానోత్ శ్రీనివాస్ నాయక్ చెప్పారు.

## శిల్పారామంలో హస్తకళ ఉత్సవ్ గాంధీ శిల్ప బజార్ ముగింపు



**శేరిలింగంపల్లి,జనవరి 31 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో శనివారం తో చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన హస్తకళ ఉత్సవ్ గాంధీ శిల్ప బజార్ ముగిసింది. గత పది రోజులనుండి నిర్వహించిన మేళ లో సందర్శకులు హస్తకళాకారులను ప్రోత్సహించారు. ట్రైబల్ కళాకారుల ఉత్పత్తులు బస్తర్ మెటల్ క్రాఫ్ట్, మెటల్ జ్యువలరీ, గురుహోపకారణాలు, చీరలు, డ్రెస్ మెటీరియల్స్ మరి అందుబాటులో ఉన్నాయి. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డాక్టర్ విన్నీల రావు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో రామాయణ శబ్దం, ధనశ్రీ తిల్లాన, భో శంభో, జతిస్వరం, రాజా రాజేశ్వరి, బృందావన నిలయే, బ్రహ్మాంజలి, కొలువైతివారంగా సాయి, ఒకపరి కొకపరి, చందాన చర్చిత, ప్రహ్లాద పట్టాభిషేకం, అతి నిరుపమా, శివ తాండవం అంశాలను గాయత్రీ, రాణీత, అనన్య, హంసిక లక్ష్మి ప్రసన్న, ఆరాధ్య, గీతికా, యోషా, పూర్వీక, అక్షర, వివేకా, శివాని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు

హైదరాబాద్ జిల్లా శ్రీ ఎం. బి. కృష్ణయాదవ్ గారు నేడు హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ కార్యాలయంలో చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ శ్రీ ఎం. రాజి రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, వారికి మరియు టి.ఎన్.జి.ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, శ్రీ ఎస్. విక్రమ్ కుమార్, హైదరాబాద్ జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీ కె. శ్రీనివాస్, మరియు పి పేరయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి. బి శ్రీనివాస్. ట్రైనింగ్ ఆఫీసర్ సిద్దిపేట జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ శ్రీమతి జి. తనూజ గార్లకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా 2026 డైరీలను మరియు క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉద్యోగుల సంక్షేమం మరియు జిల్లా స్థాయిలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి కూలంకషంగా చర్చించడంతో పాటు, నగరంలోని సివిల్ సప్లై విభాగానికి మరియు టి.ఎన్.జి.ఓ యూనియన్‌కు మధ్య ఉన్న సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా హైదరాబాద్ జిల్లాలో గెజిటెడ్ అధికారుల సేవలను మరియు సంఘం బలోపేతానికి తాము తీసుకుంటున్న చర్యలను శ్రీ కృష్ణ యాదవ్ గారు అధికారులకు వివరించగా, వారు సానుకూలంగా స్పందించారు.





# గంటల వ్యవధిలో బాధితురాలికి న్యాయం

**- 3 తులాల బంగారు గొలుసును అప్పగించిన బాలానగర్ పోలీసులు**




**బాలానగర్, జనవరి 31 (ప్రజా జ్యోతి) :** చింతల్ ప్రాంతానికి చెందిన మహిళ తన కుమారుడిని వైద్య పరీక్షల నిమిత్తం కూకట్‌పల్లిలోని డయాగ్నస్టిక్ సెంటర్‌కు 2026 జనవరి 30 న తీసుకువచ్చారు. వైద్య పరిక్షలు చేసే క్రమం లో తన కుమారుడు మెడలోని 3 తులాల (30 గ్రాములు) బంగారు గొలుసును తీసి తన తల్లికి ఇచ్చాడు. పరీక్షలు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో కూకట్‌పల్లి ఐడిపిఎల్ ఫ్యాక్టరీ సమీపంలోని హోటల్ వద్ద భోజనం కోసం చేయడానికి కారు దిగారు. భోజనం చేసిన తర్వాత ఇంటికి వెళ్లే దారిలో చూసుకోగా, ఆ బంగారు గొలుసు బ్యాగులోగానీ, కారులోగానీ కనిపించకపోవడంతో మహిళ ఆందోళన చెందుతూ బాలనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే బాలానగర్ ఎస్‌హెచ్ఓ టి. నరసింహ రాజు ఆదేశాల మేరకు బాలానగర్ క్రైమ్ టీమ్ రంగంలోకి దిగింది. బాధితురాలు భోజనం చేసిన హోటల్‌ను పోలీసులు సందర్శించి, అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో ఆ గొలుసు ఎక్కడ పడింది, దానిని ఎవరు తీసుకున్నారు అనే విషయాలను పోలీసులు కేవలం గంటల వ్యవధిలోనే ఛేదించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా గొలుసు తీసుకున్న వ్యక్తి మూసాపేట నివాసిగా గుర్తించి, అతని వద్ద నుంచి 3 తులాల 30 గ్రాముల బంగారు గొలుసును తిరిగి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు గొలుసును 2026 జనవరి 31 ఉదయం బాలానగర్ పోలీసులు బాధితురాలికి అప్పగించారు. పోయిందనుకున్న తన బంగారు గొలుసు అతి తక్కువ సమయంలోనే వెతికి పట్టుకున్న క్రైమ్ టీమ్ సభ్యులను, ఎస్‌హెచ్ఓ నరసింహ రాజు, టీం సభ్యులు శ్రీనివాస్, కృష్ణ, ఇఫ్తార్ కు బాధితురాలు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల నిఘా ఉండటం, పోలీసులు తక్షణమే స్పందించడం వలన నేరాలను అరికట్టడం సులభతరమవుతోందని ఈ సందర్భంగా పోలీసులు పేర్కొన్నారు.

# యెన్కెపల్లి గ్రామంలో 21 సీసీ కెమెరాల ఏర్పాటు

**- ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం**
**మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు**
**కే.కిషోర్ కుమార్ సహకారంతో**



**మొయినాబాద్: జనవరి 31( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో గ్రామ శాంతి భద్రతల పరిరక్షణ దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామానికి చెందిన కే. కిషోర్ కుమార్ సహకారంతో గ్రామంలోని ముఖ్య ప్రాంతాల్లో మొత్తం 21 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామస్తుల నుంచి ప్రశంసలు పొందుతోంది. ఈ సందర్భంగా మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఆధునిక సాంకేతికత వినియోగంతో నేరాలను నియంత్రించవచ్చని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం. సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు తగ్గడమే కాకుండా, ఏదైనా సంఘటన జరిగితే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ప్రజలు మరింత భద్రతా భావంతో జీవించగలుగుతారని తెలిపారు. గ్రామ భద్రత కోసం ముందుకు వచ్చిన కే. కిషోర్ కుమార్ సీఐ పవన్ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కే. కిషోర్ కుమార్ మాట్లాడుతూ....నేను నివసిస్తున్న గ్రామం కావడం వల్ల గ్రామాభివృద్ధి, శాంతి భద్రతల కోసం నా వంతు సహకారం అందించడం నా బాధ్యత. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే ఇలాంటి చిన్నపాటి సహాయాలు చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని తెలిపారు. గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమాన్ని సెక్టార్ ఎస్ ఐ నరసింహారావు, విపిఓ టి, రాముచందర్ గౌడ్ ,స్వాగతిస్తూ, సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామంలో నేరాలు తగ్గి శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఖానాపూర్ గ్రామంలో నర్సరీ పనులు ప్రారంభం

**- నర్సరీని ప్రారంబించిన సర్పంచ్ దుగ్గపురం అనితా శ్రీనివాస్**

**తలకొండపల్లి జనవరి31 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో శనివారం సర్పంచ్ దుగ్గపురం అనితా శ్రీనివాస్ నర్సరీని నాయకులతో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నాణ్యమైన విత్తనాలు నాటి,లక్ష్యానికి అనుగుణంగా పూలు,పండ్ల మొక్కలను పెంచాలని సిబ్బందికి సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం అందరి బాధ్యత అన్నారునర్సరీ వలన గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెంచి పచ్చదనం పరిశుభ్రతకు నాంది పలకవచ్చని వారు తెలిపారు. నర్సరీ వలన గ్రామంలో అనేక చోట్ల చెట్లు పెట్టుకోవడం వలన వాతావరణంతో పాటు అనేక ఉపయోగాలు సంభవించే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుగ్గపురం అనితా



శ్రీనివాస్‌తో పాటు ఉప సర్పంచ్ గోపాల్ నాయక్,పంచాయతీ సెక్రెటరీ రాఘవేందర్,ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్,గ్రామ వార్డు సభ్యులు,నాయకులు గ్రామ పెద్దలు,యువకులు తదితరులున్నారు.

# మృతుడి కుటుంబానికి వివోఏల యూనియన్ చేయూత

## మృతుడు బ్రహ్మయ్య కృషి వల్లే వివోఏలకు గుర్తింపు

**యాచారం, జనవరి 31 (ప్రజాజ్యోతి):** మృతుడి కుటుంబానికి వివోఏల యూనియన్ చేయూతనిచ్చి అండగా నిలిచింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, గాండ్లగూడకు చెందిన పెండ్యాల బ్రహ్మయ్య ఇటీవల మరణించారు. తన భార్య రాజేశ్వరి వివోఏగా విధులు నిర్వర్తిస్తున్నారు. మృతుడి కుటుంబానికి సాయం అందించాలన్న మానవతా దృక్పథంతో మండల ఐకెపి వివోఏల యూనియన్ తరఫున మృతుని భార్య రాజేశ్వరికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. బ్రహ్మయ్య వివోఏలను సంఘటితం చేయడంలో ఎంతో కృషి చేశారని ఆయన కృషివల్లే వివోఏలకు సంఘంలో గుర్తింపు వచ్చిందని యూనియన్ సభ్యులు గుర్తు చేశారు. కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని భగవంతుడు కుటుంబానికి ధైర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు హైమావతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గారెల సురేష్, జిల్లా సహా కార్యదర్శి గుండెలి రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు కట్టెల జంగయ్య, సైదా బేగం, సుమలత, విజయలక్ష్మి, స్వప్న, శమంత, విమల, శోభ, మండల యూనియన్ వివోఏలు పాల్గొన్నారు.



# సేవే మార్గం.. అభివృద్ధే లక్ష్యం

**- చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థి దేవర సమత వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల, జనవరి 31(ప్రజా జ్యోతి):** ప్రజలకు సేవ చేయడమే తన మార్గమని, అభివృద్దే తన లక్ష్యమని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ అభ్యర్థి దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆమె విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేశాయని తెలిపారు. భవిష్యత్తులో ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. చేవెళ్ల మున్సిపాలిటీ లో 16 వ వార్డు అభివృద్ధి కోసం తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి



**తలకొండపల్లి జనవరి31 (ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన తలకొండపల్లి మండల పరిది లోని వెల్జాల్ సహదేవి స్వముద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ ఎ. శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం..వెల్జాల్ గ్రామానికి చెం దిన వద్దే బాలమ్మ (60) శుక్రవారం రోజు సహదేవి సముద్రంలో చేపలకు వెళ్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి వెళ్ళిపో యింది. చీకటి పడిన ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు గ్రామంలో వెతికిన ఆచూకీ కనిపించలేదు. శనివారం మధ్యాహ్నం చెరువులో ఒక ఆడమనిషి శవం స్థానికులకు కనిపించగా వెంటనే వాళ్లు కుటుంబ సభ్యులకు తెలుపగా సంఘటన స్థలానికి చేరుకొని నీటిపై తేలాడుతున్న మృత దేహాన్ని బయటకు తీయడంతో వెల్జాల్ గ్రామానికి చెందిన బాలమ్మగా గుర్తిం చారు. మృతురాలు యొక్క పెద్ద కుమారుడు వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తలకొండపల్లి ఎస్ఐ ఎ. శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

# రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహిళ ఆదృశ్యం



**మొయినాబాద్: జనవరి 31( ప్రజా జ్యోతి)** రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుండే మహేందర్ తన భార్య కుండే ప్రవళిక (28) కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశా రు. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం, కుండే ప్రవళిక భాస్కర్ హాస్పిటల లో ఉద్యోగిగా పనిచేస్తూ ప్రతి రోజు ఉదయం విధులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేది. అయితే తేదీ 30వ తారీకు, శుక్రవారం ఉదయం సుమారు 8:45 గంటలకు ఇంటి నుంచి విధులకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. వెంటనే ఆమె మొబైల్ ఫోన్‌కు కాల్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ విషయం గమనించిన ఫిర్యాదుదారు భాస్కర్ హాస్పిటల్‌కు వెళ్లి విచారణ చేయగా, ఉదయం సుమారు 11 గంటల సమయంలో తన భర్తకు యాక్సిడెంట్ జరిగింది అని చెప్పి హాస్పిటల్ నుంచి బయటకు వెళ్లినట్లు హాస్పిటల్ సిబ్బంది తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని అనంతరం ఫిర్యాదుదారు తన భార్య కోసం బంధువులు, స్నేహితులు మరి యు అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా వెతికినప్పటికీ ఎటువంటి ఆచూకీ లభిం చలేదని తెలిపారు. ఇంటి నుండి వెళ్లిన సమయంలో కుండే ప్రవళిక ఎరుపు రంగు పంజాబీ డ్రెస్ ధరించి ఉన్నట్లు చెప్పారు. ఆమె ఎత్తు సుమారు 5 అడుగులు,ఈ ఘటనపై పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుండే ప్రవళికకు సంబంధించిన ఏవైనా సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు,

## ఆటతో ఆరోగ్యం.. సాధనతోనే విజయం

**- ఎంఈఓ పురన్ దాస్ ఎస్సై శిరీష**

**- ఉత్సాహంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు**



**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):** ఆటలతోనే ఆరోగ్యంగా ఉంటారని సాధన చేస్తే విజయం సాధిస్తారని చేవెళ్ల మండల విద్యాధికారి పురన్ దాస్ ఎస్సై వనం శిరీష తెలిపారు. చేవెళ్ల మండలం చన్వెల్లి గ్రామంలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్య క్రమానికి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పురన్ దాస్, ఎస్సై వనం శిరీష, గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ దీపక్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సంధ్య తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. మంచి ఆహారపు అలవాట్లు అలవరుచుకోవడంతో పాటు క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా మరింత కృషి చేసి విజయాన్ని సాధించాలని క్రీడాకారులకు సూచించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో దోహదపడిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల తరపున ఎమ్మెల్యే మల్లారెడ్డి జోరుగా ప్రచారం

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై నేర్చుకుపడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**- బిఆర్ఎస్ తోనే అభివృద్ధి అంటున్న మల్లారెడ్డి**



**మేడ్చల్, జనవరి 31(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ వచ్చిం ది కానీ నీళ్ళు, కరెంటు రావట్లే దని ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎల్లంపేట్ మున్సి పాలిటీ పరిధిలోని శ్రీరంగ వరం, నూతనకల్ గ్రామాలలో ఎమ్మెల్యే మల్లారెడ్డి బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులైన ఓం ప్రకాష్, వర లక్ష్మీ సురేందర్, చినొల్ల భాస్కర్, నర్సింహ, సద్ది సురేష్ రెడ్డి, సద్ది నిశిత రెడ్డి లను గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఫ్రీ బస్సు పథకం ఇచ్చి బస్సు సర్వీసులను తగ్గించి ందని మండిపడ్డారు. 3వేల జనాభా ఉన్న గ్రామానికి రోజు మొత్తంలో ఒకే బస్సు సర్వీసు ఉండడ ం బాధాకరమని అన్నారు. ఉద్యోగాలకు వెళ్లే వారు, కళాశాలలో, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు బస్సు సర్వీసులు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలకు ప్రతి గంటకు బస్సు వచ్చేదని చెప్పారు. జనరల్ రిజర్వేషన్ల వారు లోనూ బీసీ మహిళ అభ్యర్థికి అవకాశం ఇచ్చిన ఘనత తమకే చెందు తుందని మల్లారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే నిత్యం అభివృద్ధి పని చేస్తూ, స్థానికులకు అందుబాటులో ఉంటారని మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దుల శ్రీనివాస్ రెడ్డి, జగన్ రెడ్డి, రండీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యూనిస్ పాషా, మాజీ సర్పంచ్ జీవన్, భాస్కర్ యాదవ్, దయనంద్ యాదవ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు అయ్యే వరకు పోరాడండి

**- ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు**

**- శంషాబాద్ లో 12 న జరిగే సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**రాజేంద్రనగర్, జనవరి 31 (ప్రజా జ్యోతి)** :కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, అవి రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం తెగించి పోరాటం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, జాతీయ సమితి సభ్యుడు పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. కార్మిక వర్గం ఎన్నో సంవత్సరాల పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ల పేరుతో నిర్వీర్యం చేయడం దుర్మార్గమని విమర్శించారు. అలాగే వ్యవసాయ నల్ల చట్టాలు, విద్యుత్తు చట్టాలను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని జీ. రాంజీ పేరుతో మార్చి పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నాలు బాధాకరమని ఆయ న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలుకావడం లేదని, పని గంటలను సక్రమంగా అమలు చేయకుండా కార్మికులను వేధిస్తున్న పరిశ్రమ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న తుక్కుగూడలో జరిగే కార్మిక సదస్సును విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, జిల్లా కార్యదర్శులు చందు యాదవ్, మల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

# అప్పాజీగూడ 19వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా కల్లెంల జగపతి



**మొయినాబాద్ :జనవరి 31 ( ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 19 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా కల్లెంల జగపతిని పార్టీ అధికారికంగా ప్రకటించింది. కేవలం 30 ఏళ్ల వయస్సులోనే సామాజిక–రాజకీయ రంగాల్లో చురుకైన పాత్ర పోషించిన యువ నాయకుడిగా జగపతి ప్రత్యేక గుర్తింపు పొందారు. కల్లెంల జగపతి తండ్రి కల్లెంల యాదయ్య, తల్లి సుజాత, తాతయ్య–నాయనమ్మలు కల్లెంల మల్ల య్య -- కొమురమ్మ. ఎం బి ఎ విద్యార్హత కలిగిన జగపతి రాజకీయాల్లోకి అడుగు పెట్టింది 2011లో మెహదీపట్నంలో ఇంటర్ చదువుతున్న సమయంలోనే. ఆ సమయంలో ఏబివిపి ద్వారా విద్యార్థి ఉద్యమాలతో పరిచయం ఏర్పడి, ఒక సాధారణ కార్యకర్తగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. తరువాత మొయినాబాద్‌లో బజరంగ్ దళ్ కార్యకర్తగా హిందూ ధర్మ పరిరక్షణకు సంబంధించిన అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 2020లో గ్రామ యువత ఏకగ్రీవంగా ఆయనను ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఆ పదవిలో ఉంటూ సేవా కార్యక్రమాలు, యువతకు సహాయం, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం వంటి పనుల ద్వారా మంచికి మారు పేరు జగపతి" అనే మంచి పేరు సంపాదించారు. తదనంతరం బీజేవైఎం మొయినాబాద్ మండల జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన నిజమైన కార్యకర్తకు అవకాశం కల్పిస్తూ, బిజెపి పార్టీ ఆయనను 19వ వార్డు అభ్యర్థిగా ప్రకటించింది. జగపతి చేసిన ముఖ్య సేవల్లో అప్పోజిగూడ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు, శ్రమదాన కార్యక్రమాలు, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు, మూడు సార్లు రక్తదాన శిబిరాల నిర్వహణ, గ్రామ పండుగల ఘన నిర్వహణ, కరోనా సమయంలో నిత్యావసరాల పంపిణీ, క్రీడా పోటీల నిర్వహణ ఉన్నాయి. ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా. మౌలిక వసతులు, వార్డు అభివృద్ధే నా లక్ష్యం" అంటూ ప్రజల ఆశీర్వాదం కోరుతూ కల్లెంల జగపతి ప్రజల ముందుకు వస్తున్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి జనవరి31 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామానికి చెందిన బయ్య రమేష్ యొక్క కుమారుడు అభి ఆటోబోల్తా పడి గురువారం జగబోయినపల్లి గేట్ దగ్గర అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది .మాదాయపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి తక్షణ సహాయంగా రూ. 4వేల రూపాయలు ఆర్థిక సహాయం శనివారం కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. అలాగే తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్ షిప్ అధినేత లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ. 4 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక కాంగ్రెస్ నాయకులు ద్వారా అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు, వార్డు సభ్యులు మాదిగట్ల యాదయ్య, మదాయపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బయ్యా ఇస్తరి, చిల్కం చంద్రయ్య, మాదిగట్ల అమరేందర్, ముదిగొండ ఎల్లయ్య, మాదిగట్ల గోవర్ధన్, తుడుం భాస్కర్, చిల్కం రవికుమార్, బయ్యా చంద్రమౌళి, కోనేటి నర్సింహా, చిల్కం మల్లేష్, మాదిగట్ల నెహ్రూ బాబు, బయ్యా నిరంజన్, తవిటి నిరంజన్, తుపాకుల పాండు తదితరులున్నారు.

# శ్రీవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**- నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్**

**- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్**

**రాజేంద్రనగర్, జనవరి 31 (ప్రజా జ్యోతి)** శ్రీవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండలం ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నానట్లు తెలిపారు. తనతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాకారం సర్పంచ్ వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, ప్రభాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు తప్పవు

**- ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ బ్యాగులు వినియోగించాలి**
**-అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య**
**- అత్తాపూర్ లోని వారాంతపు మార్కెట్లో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించిన జిహెచ్ఎంసి అధికారులు**



**రాజేంద్రనగర్, జనవరి 31 (ప్రజా జ్యోతి )** ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు తప్పవని అత్తాపూర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్ పరిధిలో వారాంతకం మార్కెట్లో పరిశుభ్రత మరియు ప్లాస్టిక్ వినియోగం పై సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఆదేశాలతో డిపిఓ స్వాతి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగము విక్రయాలపై జిహెచ్ఎంసి అధికారులు కూరగాయల విక్రయ షాపులు, వివిధ వ్యాపార సముదాయాల వారికి వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు, వినియోగదారులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ, క్లాత్ బ్యాగ్స్ మాత్రమే వినియోగించాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. వారపు మార్కెట్లలో ప్లాస్టిక్ సంచుల వినియోగం కొంతవరకు నియంత్రణలోకి వచ్చినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనల ప్రకారం జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. అలాగే, మార్కెట్ ముగిసిన అనంతరం వ్యాపారులు తమ తమ దుకాణాల పరిసరాలు, రహదారులను తప్పనిసరిగా శుభ్రంగా ఉంచి, చెత్తను నిర్దేశిత చెత్త సేకరణ కేంద్రాల్లో మాత్రమే వేయాలని స్పష్టం చేశారు. ఈ చర్యల వల్ల ఇప్పటికే కొంత మార్పు కనిపిస్తున్నదని, అయితే ఇది వంద శాతం అమలు కావాలని డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య సూచించారు. అత్తాపూర్ సర్కిల్‌ను పరిశుభ్రంగా, ప్లాస్టిక్ రహితంగా ఉంచేందుకు ప్రజలు, వ్యాపారులు, అధికారులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆత్మహత్యయత్నం చేస్తుంటే రేడియల్ రింగ్ రోడ్ అవసరమా

**- రేడియాల్ రింగ్ రోడ్డు పూర్తిగా రద్దు చేయాలి**
**-కొత్వాల్ గూడ రేడియల్ రింగ్ రోడ్ బాధిత రైతులు**
**రేడియల్ రింగ్ రోడ్డును నిలిపివేయాలని కోరుతూ ఆర్డిఓ, తహసీల్దార్ లకు వినతి పత్రాలు అందించిన బాధిత రైతులు**



**రాజేంద్రనగర్, జనవరి 31(ప్రజా జ్యోతి )**రైతులు ఆత్మహత్య యత్నం చేస్తుంటే రేడియల్ రింగ్ రోడ్ అవసరమా అని కొత్వాల్ గూడ రేడియల్ రింగ్ రోడ్ బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన కోత్వాల్ కూడా ఔటర్ రింగ్ రోడ్ నుండి కొడంగల్ వరకు నూతనంగా నిర్మిస్తున్న రేడియల్ లింక్ రోడ్డును పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి తోపాటు శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ కు వినతి పత్రాలు అందజేసిన కొత్వాల్ కూడా రేడియల్ రింగ్ రోడ్ బాధిత రైతులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రేడియో రింగ్ రోడ్డు వలన ఎంతో మంది రైతులు తమకు ఉన్న కొద్దిపాటి భూములను కోల్పోయి రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. కొత్వాల్ గూడలో ఏ ఒక్క రైతుకు కూడా ఎకరాల కొద్ది భూములు లేవని ఎవరికి ఉన్న గుంటలో మాత్రమే భూములు ఉన్నాయన్నారు. ఆ ఉన్న భూములు కూడా పోతే వారి జీవనాధారం పూర్తిగా కోల్పోయిన వారు అవుతారన్నారు. గతంలోనే ఔటర్ రింగ్ రోడ్డు రావడం వల్ల ఎంతోమంది భూములు పోయాయన్నారు. ఇప్పుడు మరోసారి రేడియల్ రింగ్ రోడ్డు పేరుతో రైతుల భూములు లాక్కోవాలని చేస్తున్న సర్వేకు పూర్తిగా రైతులు వ్యతిరేకిస్తున్నారు. ఎక్కడ సర్వేలు చేసినా రైతులు సర్వేను అడ్డుకోవడం తోపాటు రైతులు ఒంటిపై పెట్రోల్ పోసుకునే ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనలు కూడా రెండు గ్రామాల్లో చోటు చేసుకున్నాయి అన్నారు. ఇవన్నీ చూస్తున్న అధికారులు, ప్రభుత్వం మాత్రం మాకు ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తూ రేడియల్ రింగ్ రోడ్ కొరకు సర్వేలు చేసి పనులు చేస్తామంటే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. రేడియో రింగ్ రోడ్డు పూర్తిగా రద్దు చేయాలని, లేదంటే కలెక్టర్ ఆఫీసులో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ రేడియల్ రింగ్ రోడ్డు భూ బాధిత రైతులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



**శేరిలింగంపల్లి,జనవరి 31 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి లోని రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు వార్షికోత్సవ వేడుకలు శ్వేతా గార్డెన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుల్మోహన్ పార్క్, ఓల్డ్ ఎంఐజి రెండు బ్రాంచీల విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావుస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు తమ ఆటపాటలతో ఎంతగానో అలరించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులను రావుస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ప్రభాకర్ రావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యా విధానాలు విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచే దిశగా భోదనాలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు భారంగా కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత స్థానం చేరుకోవచ్చని, ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టిన పాఠశాల యాజమాన్యం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# సంతానం లేని వారికి గరుడ ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుంది

**- త్రిదండి చిన్న జీయర్ స్వామి**
**-ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో సమతాకుంభ్ - 2026 మహోత్సవాలు**
**- శ్రీ రామానుజాచార్య 108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాలు**
**-సంతానం లేని 100 దంపతులకు గరుడ ప్రసాదం వితరణ**





**రాజేంద్రనగర్, జనవరి 31 (ప్రజా జ్యోతి)** సంతానం లేని వారికి గరుడ ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుందని త్రిదండి చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ సమతామూర్తి కేంద్రంలో సమతాకుంభ్–2026 శ్రీరామానుజాచార్య–108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ఉదయం హోమశాలలో పెరుమాళ్ల ఆరాధన తర్వాత ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సాకేత రామాలయం వద్ద ధ్వజారోహణం చేశారు. అనంతరం సమతామూర్తి ప్రాంగణంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ ధ్వజారోహణ కార్యక్రమం విశిష్టత, గరుడ ప్రసాదం ప్రత్యేకతకు గురించి వివరించారు. సంతానం లేని వారికి గరుడ ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుందన్నారు. సుమారు 100 జంటలు ప్రసాదం సీకరించారు. అనంతరం సూర్యప్రభవాహన సేవ, సామూహిక శ్రీరామ అష్టోత్తర శతనామార్చన కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం : 100 మంది చిన్నారులతో గోదా దేవి వేషధారణలతో చేసిన నాట్యం అందరిని ఆకర్షించింది. 108 దివ్యదేశాలలో మొదటి 1 నుండి 18 గరుడ సేవలు నిర్వహించారు.

# ఘనంగా యువ నాయకుని జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి జనవరి31(ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ అమ్లెట్ గ్రామ పంచాయతీకి చెందిన సంగాయిపల్లి యువ నాయకుడు తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్య అనుచరుడు పబ్బ సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కట్ చేయుంచి తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సంపత్‌ను శాలువాతో సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. అనంతరం నాయకులు కేక్ తినిపించి సంపత్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వ–ట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, వార్డు సభ్యులు కాకి రాము, సీనియర్ నాయకులు కండె జగతయ్య, మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, యువ నాయకులు సప్పిడి పాండు, చిలుకం శేఖర్, కాకి యాదయ్య, శ్రీశైలం, రొయ్యల మహేష్, బోదాసు నరసింహ, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో గ్రామ సభ సమావేశం



**తలకొండపల్లి జనవరి31(ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామసభ సమావేశం సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సమస్యలు మరియు పారిశుధ్యం పై,గ్రామానికి ఇరువైపులా రోడ్లు మరియు వీధిలైట్లు,ఉపాధి హామీ పనులతో పాటు ఈవిడబ్ల్యూఎస్ కమిటీ గురించి గ్రామసభలో చర్చించడం జరిగింది. గ్రామంలోని సమస్యలపై సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం మాట్లాడుతూ...గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను కచ్చితంగా తీర్చి గ్రామంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి అందరూ సమష్టిగా ఉండాలని వారు కోరారు. గ్రామంలో ప్రజలందరూ కలిసికట్టుగా ఉంటేనే ప్రశాంత వాతావరణం తో ఆదర్శ గ్రామంగా కూడా పేరు వస్తుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్‌తో పాటు ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,గ్రామ సెక్రెటరీ రమేష్ నాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ,వార్డు సభ్యులు మిద్దెల భార్గవినందు,సప్పిడి సునీతకృష్ణయ్య,కాకి రామచంద్రయ్య,దొరుబాయి లాలమ్మజంగయ్య,కటికల మధు యాదవ్,తిక్కల జంగయ్య,వట్టెల చంద్రకళసుధాకర్,పి. నరేష్,పి. రమేష్,గ్రామ మాజీ సర్పంచ్ మణెమ్మ యాదయ్య,మాజీ ఎంపిటిసి కటికెల యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,నాయకులు మిద్దెల చిన్న హరిమోహన్ రెడ్డి,అంజనేయులు,సంపత్ కుమార్,రమేష్,మహేష్,శ్రీశైలం తదితరులున్నారు.

## జాజుగుట్టలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచార జోరు

**-ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డి**



**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ 11 వ వార్డు పరిధిలోని ఇబ్రహీంపల్లి అనుబంధ గ్రామం జాజుగుట్ట, కమలా కాలనీ, గణేష్ నగర్, బాలాజీ నగర్ కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జాజుగుట్ట గ్రామంలో పలు కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వార్డు అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ప్రతి ఇంటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలన్ని చేరేలా కృషి చేస్తానన్నారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేష్, చాన్ పాషా, నందు, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాలీం, బాల్ రెడ్డి కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మల్లప్ప గుట్టపై లడ్డు,పులిహోర,కొబ్బరికాయల వేలంపాట



**తలకొండపల్లి జనవరి31(ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామ సమీపంలో ఎత్తైన కొండలపై వెలసిన శ్రీ మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో నేడు ఉదయం 11:00 గంటలకు స్వామి వారి ప్రసాదాలు లడ్డు,పులిహోర,కొబ్బరికాయలు వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వ్యాపారవేత్తలు మరియు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# కృష్ణవేణి స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయాలి

**- మహేశ్వరం కృష్ణవేణి స్కూల్ ను తనిఖీ చేసిన**

**- మహేశ్వరం ఎంఈఓ కస్నా నాయక్**

**- విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థి తల్లిదండ్రులు గౌరవించాలి**

**- ఇటీవల ఓ పత్రికలో వచ్చిన వార్తను స్పందిస్తూ ఎంఈఓ పాఠశాలను తనిఖీ చేశారు**

**- ఇరువురి తప్పు ఉండడంతో వారికి సర్ది చెప్పారు**

**మహేశ్వరం జనవరి 31 (ప్రజా జ్యోతి)** కృష్ణవేణి స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని మహేశ్వరం ఎంఈఓ కస్నా నాయక్ అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో గత రెండు రోజుల క్రితం జరిగిన స్కూల్ డైరెక్టర్ రమేష్ పై విద్యార్థి పేరెంటి మహేందర్ స్కూల్ పద్ధతులు బాగాలేవు స్కూల్ పద్ధతులు మార్చుకోవాలి అని యజమాన్యం పై విషయాన్ని రెండు రోజుల కింద ఒక వార్త కథనానికి వచ్చింది ఈ విషయాన్ని వెంటనే ఎంఈఓ కస్నా నాయక్ కృష్ణవేణి స్కూల్ కు వెళ్లి విజిట్ చేశారు. స్కూల్ డైరెక్టర్ అలాగే యజమాన్యాన్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ స్కూల్ కు పిల్లలు ఎందుకు రావడంలేదని అని ఫోన్ చేసి అడిగాను అలాగే మా స్కూల్ నుంచి తీసి వేరే స్కూల్ కి పంపించావు అని అడిగాను విషయంపై విద్యార్థి తండ్రి మహేందర్ మీ స్కూల్లో లేటుగా వస్తే బింగీలు తిపిస్తున్నార. లేదా ఫైన్ వేస్తున్నారని అందుకోసమే మీ స్కూల్ నచ్చక వేరే స్కూల్ పంపిస్తున్నాను అని సమాధానం చెప్పారు. స్కూల్ ఫీజు విషయంలో మా ఇద్దరి మధ్య గొడవ అయిందని ఎంఈఓకు తెలియజేశారు. విషయంపై విద్యార్థి తండ్రి మహేందర్ ను స్కూల్ డైరెక్టర్ రమేష్ ను ఎం ఈ ఓ ఆఫీస్ పిలిపించి మహేందర్ అనే పేరెంట్ గతంలో మీ స్కూల్లో ఉపాధ్యాయుడుగా చేశాడు కదా మీ మధ్య ఇలాంటి గొడవలు ఉండొద్దు అని తెలిపారు. జరిగిన గొడవలు మనసులో పెట్టుకోకుండా కలిసిమెలిసి ఉండాలని విషయం పై ఇద్దరికీ సర్ది చెప్పి విద్యార్థి తండ్రి మహేందర్ కి న్యాయం జరిగేలా చేశారు. కృష్ణవేణి స్కూల్లో సరైన పద్ధతులు పాటించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్కూల్ విషయంలో ఎలాంటి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని ఎంఈఓ స్కూల్ డైరెక్టర్ రమేష్ కు తెలియజేశారు. అదేవిధంగా కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఆ విధంగా ఉత్తమ విద్యను అందించాలని ఎంఈఓ కోరారు.

# సైబరాబాద్ లో పోలీస్ అధికారుల పదవీ విరమణ





**శేరిలింగంపల్లి,జనవరి 31 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ ఆడిటోరియంలో శనివారం 31.01.2026న జరిగిన పదవీ విరమణ చేసిన నలుగురు పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం.రమేష్, ఐపీఎస్,అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. పదవీ విరమణ చేసిన వారిలో.. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విట్టల్ జాదవ్, కెపిహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ నజీర్ మియా,చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. కిష్టయ్య, మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహమ్మద్ అయూబ్ ఖాన్ లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రిటైర్ అయిన సిబ్బంది డిపార్ట్మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. పదవీ విరమణ చేస్తున్న అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు. విధి నిర్వహణలో వారికి వెన్నుదన్నుగా నిలిచిన పోలీసు కుటుంబసభ్యుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎంతో మందికి న్యాయం చేశామన్న సంతృప్తితో పదవీ విరమణ పొందుతున్న అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విరమణ తర్వాత కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని, అలాగే పోలీస్ శాఖకు ఎప్పుడు అవసరమైతే తమ విలువైన అనుభవాలను పంచుకోవాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఏఓ అడ్మిన్ జ్యోతి మణి, ఏఏఓ అకౌంట్స్ శ్రీనివాసరావు , ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం



**శేరిలింగంపల్లి,జనవరి 31 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గుల్మోహన్ పార్క్ నేతాజీ నగర్ లో శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో ఆలయ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీ లో తెల్లవారుజామున బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో అర్చనలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం విగ్నేశ్వర పూజలతో ప్రారంభమై హనుమాన్ విగ్రహానికి అభిషేకం నిర్వహించిన వేద బ్రాహ్మణులు హోమం నిర్వహించారు. కాలనీవాసులు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు వేలాదిమంది హాజరై ప్రత్యేక పూజలు తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి వి. జగదీశ్వర్ గౌడ్,స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, ఉరిటి వెంకటరావు, రాగం మల్లికార్జున్ యాదవ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్,సురేందర్,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆశనోళ్ళ వెంకటేష్ గౌడ్,కోశాధికారి రామేశ్వరం రెడ్డి,ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్ ముదిరాజ్, ఎం. సంతోష్ కురుమ, ఆర్ రమేష్ బాబు,సంయుక్త కార్యదర్శిలు ఎం మహేష్ కురుమ,బుచ్చన్న, ఉప్పరి దయాసాగర్, కార్యనిర్వాహక కార్యదర్శిలు లావా చారి, యాదగిరి సాగర్, ఎం శ్రీను కురుమ, సాంబరాజు, కార్యవర్గ సభ్యులు పి. నర్సిరెడ్డి,సోమేశ్ రెడ్డి, డి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చీపునుంతలలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**తలకొండపల్లి జనవరి31 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో హైదరాబాద్ కామినేని హాస్పిటల్ డాక్టర్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం శనివారం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ శృతిక,డాక్టర్ రిషి పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి చీపునుంతల,తుమ్మలకుంట తాండ రెండు గ్రామాల నుండి సుమారు 280మంది గ్రామ ప్రజలకు బీపీ,షుగర్,కంటికి సంబందించిన పరీక్షలు జ్వరం,వొళ్ళు నొప్పులు,కాళ్ళ నొప్పులు మొదలగు ఇతర సమస్యలకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ..ప్రజలు జాగ్రత్తలు పాటించి,ప్రతీ రోజు ఉదయం వ్యాయామం చేస్తూ,సరైన ఆహారం తీసుకోని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూ..డాక్టర్స్ అందించే సేవల పట్ల వారిని దైవంతో సమానమనే సామెత గుర్తుకొస్తుందని ఇలాంటి మంచి కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు చేయడం చాలా సంతోషకారమని వారు పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన డాక్టర్స్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి రాజు,మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,మాజీ సర్పంచ్ బండి రఘుపతి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మిద్దా చెన్నకేశవులు,వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్,ఎం.రాజు,గుమ్మడి శారదా,ఆల్వాల్ రెడ్డి,అంజమ్మ,సిఎచ్ రాజు,సెక్రటరీ యాదగిరి,జిపివో భాగ్యలక్ష్మి, టెక్నీషియన్.టీ.సందీప్,గ్రామ నాయకులు, గ్రామస్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయాలి

**-మహేశ్వరం కృష్ణవేణి స్కూల్ ను తనిఖీ చేసిన**

**- మహేశ్వరం ఎంఈఓ కస్నా నాయక్**

**- విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థి తల్లిదండ్రులు గౌరవించాలి**

**-ఇటీవల ఓ పత్రికలో వచ్చిన వార్తను స్పందిస్తూ ఎంఈఓ పాఠశాలను తనిఖీ చేశారు**

**- ఇరువురి తప్పు ఉండడంతో వారికి సర్ది చెప్పారు**



**మహేశ్వరం జనవరి 31 (ప్రజా జ్యోతి)** కృష్ణవేణి స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని మహేశ్వరం ఎంఈఓ కస్నా నాయక్ అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో గత రెండు రోజుల క్రితం జరిగిన స్కూల్ డైరెక్టర్ రమేష్ పై విద్యార్థి పేరెంటి మహేందర్ స్కూల్ పద్ధతులు బాగాలేవు స్కూల్ పద్ధతులు మార్చుకోవాలి అని యజమాన్యం పై విషయాన్ని రెండు రోజుల కింద ఒక వార్త కథనానికి వచ్చింది ఈ విషయాన్ని వెంటనే ఎంఈఓ కస్నా నాయక్ కృష్ణవేణి స్కూల్ కు వెళ్లి విజిట్ చేశారు. స్కూల్ డైరెక్టర్ అలాగే యజమాన్యాన్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ స్కూల్ కు పిల్లలు ఎందుకు రావడంలేదని అని ఫోన్ చేసి అడిగాను అలాగే మా స్కూల్ నుంచి తీసి వేరే స్కూల్ కి పంపించావు అని అడిగాను విషయంపై విద్యార్థి తండ్రి మహేందర్ మీ స్కూల్లో లేటుగా వస్తే బింగీలు తిపిస్తున్నార. లేదా ఫైన్ వేస్తున్నారని అందుకోసమే మీ స్కూల్ నచ్చక వేరే స్కూల్ పంపిస్తున్నాను అని సమాధానం చెప్పారు. స్కూల్ ఫీజు విషయంలో మా ఇద్దరి మధ్య గొడవ అయిందని ఎంఈఓకు తెలియజేశారు. విషయంపై విద్యార్థి తండ్రి మహేందర్ ను స్కూల్ డైరెక్టర్ రమేష్ ను ఎం ఈ ఓ ఆఫీస్ పిలిపించి మహేందర్ అనే పేరెంట్ గతంలో మీ స్కూల్లో ఉపాధ్యాయుడుగా చేశాడు కదా మీ మధ్య ఇలాంటి గొడవలు ఉండొద్దు అని తెలిపారు. జరిగిన గొడవలు మనసులో పెట్టుకోకుండా కలిసిమెలిసి ఉండాలని విషయం పై ఇద్దరికీ సర్ది చెప్పి విద్యార్థి తండ్రి మహేందర్ కి న్యాయం జరిగేలా చేశారు. కృష్ణవేణి స్కూల్లో సరైన పద్ధతులు పాటించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్కూల్ విషయంలో ఎలాంటి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని ఎంఈఓ స్కూల్ డైరెక్టర్ రమేష్ కు తెలియజేశారు. అదేవిధంగా కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఆ విధంగా ఉత్తమ విద్యను అందించాలని ఎంఈఓ కోరారు.

# నాగర్ గూడలో గుడిదారి వివాదం

**-గ్రేవ్‌యార్డ్ పెంచుకోండి...**

**గుడికి మీకు నచ్చినట్టు దారి వదలరు**

**- షాబాద్ తహసిల్దార్ అన్వర్**

**- ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడని**

**మండిపడ్డ నాగర్ గూడ దళితులు**

**- సమస్య పరిష్కరించకపోతే కలెక్టర్**

**ఎస్సీ హ్యూమన్ రైస్ కమిషనర్ ను ఆశ్రయిస్తాం**





**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):** న్యాయం చేస్తారని ఆశించిన అధికారులే ఏకపక్షంగా వ్యవహరించారని నాగర్ గూడ గ్రామ దళితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామంలో పోచమ్మ గుడికి వెళ్లే దారి వివాదం ఉద్రిక్తంగా మారింది. గత నాలుగు రోజులుగా దళితులు గుడికి వెళ్లే దారి ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తుండగా, బీసీ వర్గానికి చెందిన కొందరు అడ్డుకుంటూ కుల వివక్ష చూపుతున్నారని ఆరోపణలు వచ్చాయి. తమపై కుల దూషణలు జరిగాయని పేర్కొంటూ గురువారం షాబాద్ ఎమ్మార్వో, సీఐలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శనివారం ఎమ్మార్వో అన్వర్, షాబాద్ సీఐ కాంతారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అయితే సమస్యను పరిష్కరించాల్సిన అధికారులే "గుడికి వెళ్లాలంటే మరో వైపు దారి తీసుకోండి... మీకు నచ్చినట్టుగా దారి వదలరు... గ్రేవ్‌యార్డ్ స్థలం ఫిజికల్‌గా ఉంటే చాలు, రికార్డులు అవసరం లేదు" అని మాట్లాడినట్లు దళితులు ఆరోపించారు. ఇది పూర్తిగా బీసీ వర్గం చెప్పినట్లుగానే మాట్లాడినట్టుగా ఉందని దళితులు మండిపడ్డారు. గ్రామంలో అన్ని వర్గాల కోసం ఇప్పటికే వాగు పక్కన రెండున్నర ఎకరాల్లో వైకుంఠధామ్ ఏర్పాటు చేశారని, అక్కడే అంత్యక్రియలు నిర్వహించవచ్చని చెప్పినా పట్టించుకోలేదని తెలిపారు. గ్రేవ్‌యార్డ్ విస్తరించుకోవాలని మాత్రమే చెప్పారని ఆరోపించారు. గ్రామం అభివృద్ధి చెందుతున్నా గుడికి వెళ్లే సరైన దారి లేకపోవడం తీవ్ర అన్యాయం అని దళితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కోరుతున్న దారి ఒక్క వర్గం కోసం కాదని, గ్రామంలోని అందరికీ ఉపయోగపడేదేనని స్పష్టం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్, ఎస్సీ కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్‌లను ఆశ్రయిస్తామని, అవసరమైతే న్యాయపోరాటం కూడా చేస్తామని గ్రామ దళితులు హెచ్చరించారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

**- బిజెపి అభ్యర్థి కరికే మీనాక్షి సత్యనారాయణ**

**- 3 వ వార్డులో బీజేపీ ఇంటింటి ప్రచారం**



**చేవెళ్ల, జనవరి 31 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 3 వ వార్డులో బీజేపీ అభ్యర్థి కరికే మీనాక్షి సత్యనారాయణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమను ఆదరించి అవకాశం కల్పిస్తే అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. వార్డులో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తానని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాల సమస్యలపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా ప్రజలను కలిసి బీజేపీ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. మున్సిపల్ అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సేవకే ఈ జీవితం అంకితం

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండారి శైలజ ఆగిరెడ్డి**



**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):** ప్రజా సేవకే తన జీవితం అంకితం చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండారి శైలజ ఆగిరెడ్డి తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. శనివారం 15 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పనిచేయడం తన లక్ష్యమని చెప్పారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశామని తెలిపారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుంటానని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ పథకాలు చేరువయ్యేలా చొరవ తీసుకుంటామన్నారు. వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. చేవెళ్ల మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని చైర్మన్ పీఠం దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌ను సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా వేడిస్తున్నారు

**- తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్, శ్రీనివాస్ యాదవ్**



**తలకొండపల్లి జనవరి31 (ప్రజాజ్యోతి):** కేసీఆర్‌ను సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారంటూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల నిరసన లు, రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు శాంతి యుతంగా ఆందోళనలు చేయాలని తలకొండపల్లి మాజీ. ఎంపీపీ సిఎల్. శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనాలు, ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయాలని ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులకు ఆందోళనల్లో పాల్గొనాలంటూ శ్రీనివాస్ యాదవ్ పిలుపు, నిరసనలు శాంతియుతంగా నిర్వహించాలన్నారు. పోలీసులతో ఘర్షణలు వద్దని ఆయన సూచనలతో శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి జనవరి31 (ప్రజాజ్యోతి) :** తలకొండపల్లి మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన రాజమోని ఈదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం శనివారం మృతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. వారికి తక్షణ సహాయంగా రూ. 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలంతో పాటు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తుమ్మల రామస్వామి, వార్డు మెంబెర్ జ్యోతి లక్ష్మయ్య, రాజమోని శంకర్, బక్కి వేణు, రాజమోని శ్రీను, తుమ్మల శ్రీను, తుమ్మల రాజు, లక్ష్మయ్య, బిక్షపతి, నర్సింహా, తుమ్మల కృష్ణ, వెంకటయ్య, సాయిలు, రాజమోని శ్రీశైలం తదితరులున్నారు.

# ధనబలం కాదు.. ప్రజాబలం గెలుస్తుంది

**- సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే. రామస్వామి**

**- చేవెళ్లలో తొలిసారి సీపీఐ బరిలోకి**



**చేవెళ్ల, జనవరి 31(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీలో తొలిసారిగా సీపీఐ అభ్యర్థులు ఎన్నికల బరిలోకి దిగారు. పదో వార్డు నుంచి ఎండి మబ్బుల్, 17 వ వార్డు నుంచి వెంకటేశం ప్రచారం నిర్వహిస్తూ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. గత 40 సంవత్సరాలుగా పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సీపీఐ పోరాటాలు చేస్తోందని నాయకులు తెలిపారు. ధనబలం కాదు ప్రజాబలమే గెలవాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాలు, రోడ్లు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రచారంలో నాయకులు ఎం. ప్రభు లింగం, వడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడులకు శాశ్వత చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**

**కుక్కల, కోతుల బెడదపై అధికారులతో సమీక్ష**



**యాచారం, జనవరి 31 (ప్రజాజ్యోతి):** శాస్త్రీయ పద్ధతుల్లోనే కుక్కల్ని నియంత్రించాలని రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. శనివారం యాచారం గ్రామపంచాయతీ కార్యాలయావరణలో మండల పరిషత్, ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులతో కుక్కల, కోతుల బెడదపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కుక్కల కాటుకు గాయపడిన ప్రజల పరిస్థితులపై ఆయన స్పందించారు. గ్రామంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని ప్రజల్ని గాయపరిచిన ఘటనలు ఎన్నో తన దృష్టికి వచ్చాయన్నారు. ప్రాణాంతక కుక్కల దాడులకు ఎవరు గురికాకుండా శాశ్వత ప్రాతిపదికన అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుక్కల దాడులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి దాడుల నియంత్రణకు సమర్థవంతమైన పర్యవేక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు కోతుల బెడదతో రైతుల పంటలకు నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రైతాంగానికి నష్టం వాటిల్లకుండా సోలార్ ఫెన్సింగ్ పై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిత శరణం, తహసీల్దార్, అయ్యప్ప, మండల ప్రత్యేక అధికారి మాధవ రావు, సూపరింటెండ్ శైలజ, ఎంపీఓ శ్రీలత, ఎస్సై మదుకుమార్, వెటర్నరీ డాక్టర్ రేఖ, వైద్య అధికారి డా. రాజ్యాలక్ష్మి, ఎంఏఓ రవినాథ్ ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు ఉప్పల భాస్కర్, మస్కు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- గ్రామాలకు నిధులు భారీగా మంజూరు
- నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి
- మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి
- మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్



**మహేశ్వరం, జనవరి 31, (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇంచార్జి ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి గారి చొరవతో కందుకూరు మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణనాయక్ కృషితో కందుకూరు మండలం లోని అన్ని గ్రామాలకు కలిపి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, హైమస్ట్ లైట్లకు, సీసీ రోడ్లకు 7కోట్ల అరవై తొమిది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఇందులో హైమస్ట్ లైట్ లకు ఒక కోటి ఎనబై ఎనిమిది లక్షల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజి సీసీ రోడ్లకు ఐదు కోట్ల ఎనబై ఒక లక్షల రూపాయలు మాంజరు చేయడం జరిగింది. పదవి లేకున్నా గాని నియోజకవర్గం ఇంచార్జి కె ఎల్ ఆర్ ప్రత్యేక చొరవ తో నియోజకవర్గం అభివృద్ది ధ్యేయంగా పని చెయ్యడం సంతోషం కారం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ సరికొండ మల్లేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి, కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు, గుమ్మడా వెల్లి సర్పంచ్ పల్స మహేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సోడాపు వెంకటేష్ గౌడ్, మాజీ యూత్ అధ్యక్షులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, నాయకులు ఆలేటి ప్రభు, సరికొండ జగన్, రాజ శేఖర్ రెడ్డి, బుక్క పాండురంగారెడ్డి, బుసరామోని మల్లేష్, గాదె కుమార్, పులిగుర్ల సుధాకర్ రెడ్డి, బుసరామోని కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సన్నిధిలో జాగరణ చేద్దాం

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ ఆహ్వానం**

**మహేశ్వరం శివగంగా ఆలయ ఏర్పాట్లకు సర్కార్ సహకారం**

**పుణ్యక్షేత్రంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**





**మహేశ్వరం, జనవరి 31, (ప్రజా జ్యోతి)** మహిమాన్విత ఆలయం, భక్తుల కోర్కెలకు కొంగు బంగారంగా నిలిచే మహేశ్వరం శ్రీ రాజరాజేశ్వరి, శివగంగా ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి, ఛైర్మన్ అల్లే కుమార్ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ను తుక్కుగూడ కార్యాలయంలో కలిసి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయానికి మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాలకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని కోరారు. శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి మంత్రులు, ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు గారిని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని కిచ్చెన్నగారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆశీర్వదించారు. మహేశ్వరం పట్టణ నాయకులు, మండల సర్పంచులు పాల్గొన్నారు.

# నా గెలుపు.. మీ అభివృద్ధి!

**-ప్రజాసేవకు ముందుంటా**

**-ఎమ్మెల్యే సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా**

**-9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ శ్రీనివాస్ సాయక్**



**మేడ్చల్, జనవరి 31 (ప్రజాజ్యోతి):** తన గెలుపు 9వ వార్డు ప్రజల గెలుపుగా తీర్చిదిద్దుతానని ఎల్లంపేట మున్సిపాలిటీ 9వ వార్డు సోమవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఎల్లంపేట్ పురపాలికలో 9వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేసేందుకు నిత్యం ప్రజల మధ్యన ఉండి, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహకారంతో పనిచేస్తానని శనివారం మీడియాతో శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి అండదండలతో మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న తనను బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా 9వ వార్డు సోమారం స్థానిక ప్రజలు ఓటు వేసి గెలిపించాలని శ్రీనివాస్ నాయక్ అభ్యర్థించారు. ప్రజాసేవ చేసేందుకే మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచానని తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజల ఓటు వృధా కాకుండా నిత్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీనివాస్ నాయక్ అన్నారు.

**నా గెలుపు.. మీ అభివృద్ధి!**

ఎల్లంపేట్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ గా నన్ను గెలిపించి ఆ గెలుపును స్థానిక వార్డు ప్రజలు తమ గెలుపుగా భావించాలని బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనను 9వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. తనను గెలిపిస్తే స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, ఎమ్మెల్యే, మున్సిపాలిటీ నిధులు తీసుకొచ్చి వార్డు అభివృద్ధికి పనిచేస్తానని శ్రీనివాస్ నాయక్ చెప్పుకొచ్చారు. వార్డు పరిధిలో ఏ సమస్య ఎదురైనా నిత్యం ముందుండి ప్రజల కోసం పనిచేస్తానని శ్రీనివాస్ నాయక్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన విధంగానే ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని సోమవారం 19వ వార్డును కూడా అలాగే అభివృద్ధి చేస్తానని ప్రజలకు చెప్పారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకై ముందు ఉంటానని, ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో స్థానిక ప్రజలకు అన్ని విధాలా పనిచేస్తానని భానోత్ శ్రీనివాస్ నాయక్ చెప్పారు.

**ఎమ్మెల్యే సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా**

బిఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం పనిచేసిన తన సేవలను గుర్తించి ఎమ్మెల్యే మల్లారెడ్డి తనకు ఎల్లంపేట్ మున్సిపాలిటీ సోమారం 9వ వార్డు నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో ఉంచడం చాలా సంతోషమని అన్నారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తన సొంత కొడుకుల భావించి 9వ వార్డులో తన గెలుపు ఎమ్మెల్యే మల్లారెడ్డి గెలుపుగా స్థానిక ఎమ్మెల్యే భావిస్తానని బానోత్ శ్రీనివాస్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అడుగుజాడల్లోనే ప్రజా సేవ చేస్తానని భానోత్ శ్రీనివాస్ నాయక్ చెప్పారు.

# ముర్తుజగూడ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**- అన్నా అని పిలిస్తే చాలు ఆదుకునే నాయకుడు**

**మన అవురం విక్రమ్ రెడ్డి**



**మొయినాబాద్ :జనవరి 31(ప్రజా జ్యోతి)** ముర్తుజగూడ గ్రామంలో ప్రజల మధ్య విశ్వాసాన్ని సంపాది ంచుకుంటూ, సేవాభావంతో ముంద ుకు సాగుతున్న నాయకుడిగా మన అవురం విక్రమ్ రెడ్డి ప్రత్యేక గుర్తి ంపును పొందుతున్నారు. "ముర్తు జగూడ గ్రామ అభివృద్ధే నా లక్ష్యం" అనే నినాదంతో ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ గ్రామస్థులకు అండగా నిలుస్తు న్నారు. గ్రామంలో మౌలిక సదుపా యాల కొరత, రోడ్ల దుస్థితి, తాగునీటి సమస్య, డ్రైనేజీ, పారిశుధ్య లోపాలు వంటి సమస్యలను దగ్గర నుంచి తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో విక్రమ్ రెడ్డి ముందుంటున్నారు. సమస్య ఏదైనా సరే ప్రజలు "అన్నా" అని పిలిస్తే చాలు, వెంటనే స్పందించి సమస్య ఉన్నచోటే ఉండి పరిష్కారం కోసం ప్రయత్నించడం ఆయన ప్రత్యేకతగా గ్రామస్తులు చెబుతున్నారు. విక్రమ్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. పేద కుటుంబాలకు అవసరమైన సహాయం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆసుపత్రి సహకారం, వృద్ధులు మరియు నిరుపేదలకు భరోసా కల్పించడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించారు. విద్యార్థుల చదువు కోసం చేయూత, యువతకు ఉపాధి మార్గాలపై మార్గనిర్దేశం చేయడం కూడా ఆయన సేవల్లో భాగమే. ప్రత్యేకంగా కరోనా వంటి కష్టకాలంలో గ్రామ ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ, అవసరమైన వారికి వైద్య సహాయం అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామ పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడ ంలోనూ ఆయన ముందుండి గ్రామ ఐక్యతను బలోపేతం చేశారు. భవిష్యత్తులో ముర్తుజ గూడను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని విక్రమ్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. ప్రతి వీధికి రోడ్డు, ప్రతి ఇంటికి మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే తన ఆశయమని చెబుతున్నారు. ప్రజల నమ్మకమే తన బలం, వారి ఆశీస్సులే తన ప్రేరణగా ముందుకు సాగుతున్న విక్రమ్ రెడ్డి, నిజమైన ప్రజానాయకుడిగా ముర్తుజగూడలో నిలిచారు,

# మీ బిడ్డగా ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా

**- 14వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం**

**- బీఆర్ఎస్ అభ్యర్థి తలారి యాదయ్య**






**చేవెళ్ల జనవరి 31(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలారి యాదయ్య ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఈ వార్డు బిడ్డనని, ప్రజలు ఆశీర్వదిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. నన్ను గెలిపిస్తే వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. ప్రజల మద్దతు ఉంటే వార్డు అభివృద్ధి ఖాయమన్నారు. అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

## తలకొండపల్లిలో ఘనంగా సుధ మెడికల్ జనరల్ స్టోర్

**- మెడికల్ స్టోర్‌ను ప్రారంబించిన తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్**





**తలకొండపల్లి జనవరి31 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మ కేంద్రంలో బస్టాండు పక్కన శనివారం సుధ మెడికల్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై నాయకులతో కలిసి సుధ మెడికల్ జనరల్ స్టోర్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాణ్యమైన మందులతో వ్యాపారం విజయవంతంగా ముందుకు సాగాలని యాజమాన్యంకు సూచించారు. సుధ మెడికల్ జనరల్ స్టోర్ యాజమాన్యం తుమ్మ రమేష్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి అవసరమైన మందులు సమకూర్చాలని ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. అనంతరం సుధ మెడికల్ జనరల్ స్టోర్ యాజమాన్యం తుమ్మ రమేష్ ముఖ్య అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్, మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య, వార్డు సభ్యులు వెంకటేష్, కుమార్, లక్ష్మీకాంత్ నాయకులు కండె జగతయ్య, ఆర్ఎంపి డాక్టర్ రవి, పెరుమాళ్ల అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పోతుగంటి కృష్ణ, దశరథం, మల్లేష్, నరసింహ, విట్టల్, సజ్జుపాష తదితరులున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండించిన

**బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**మహేశ్వరం, జనవరి 31,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి సిట్ నోటీసులు జారీ చేయడాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ కోసం కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో సుదీర్ఘ ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని ఆమె అన్నారు. పదేళ్ల పాలనలో సాగునీటి విప్లవం, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిపై ఇప్పుడు నోటీసులు ఇవ్వడం దురుద్దేశపూరిత రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్ గారిపై కక్షసాధింపు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఇది విచారణ కాదు ప్రతీకారం. ఇది న్యాయం కాదు రాజకీయ దురుద్దేశం" అని స్పష్టం చేస్తూ, కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని, నోటీసులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తుందని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.

# ఆపద ఉందని ఫోన్ చేస్తే చాలు

### -సమస్య దగ్గరే ఆగిపోయే నాయకుడు
### - 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ సురేష్ యాదవ్



**మొయినాబాద్ జనవరి 31(ప్రజా జ్యోతి )** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 9వ వార్డులో రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో విస్తృత ఆదరణ పొందుతూ, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న వ్యక్తిగా 9వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ సురేష్ యాదవ్ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్నారు. "ఆపద ఉందని ఫోన్ చేస్తే చాలు... సమస్య దగ్గరే నేను ఉంటా" అనే మాటలను ఆచరణలో చూపిస్తూ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు. ముదిగొండ సురేష్ యాదవ్ గత కొన్నేళ్లుగా వార్డులో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, చెత్త తొలగింపు, రోడ్ల దుస్థితి, వీధి దీపాల సమస్యలు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడంలో ముందుంటున్నారు. సమస్య ఏదైనా సరే, ప్రజలు ఫోన్ చేస్తే వెంటనే స్పందించి అక్కడికి చేరుకోవడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. ప్రత్యేకంగా అత్యవసర పరిస్థితుల్లో ఆయన చూపిన చొరవ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆసుపత్రి సహాయం, పేద విద్యార్థులకు చదువు కోసం చేయూత, వృద్ధులు మరియు నిరుపేదలకు అవసరమైన సహాయం అందిస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. కరోనా కాలంలోనూ అనేక పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించి ఆదర్శంగా నిలిచారు. యువత ఉపాధి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారికి మార్గనిర్దేశం చేయడం, మహిళల సమస్యలపై స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయడం ఆయన నాయకత్వ లక్షణాలను ప్రతిబింబిస్తోంది. రాజకీయాలంటే పదవులు కాదు, ప్రజలకు సేవ చేయడమే నిజమైన నాయకత్వమని ఆయన నమ్మకం. ఎన్నికల్లో గెలిస్తే 9వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని ముదిగొండ సురేష్ యాదవ్ హామీ ఇస్తున్నారు. ప్రతి ఇంటికి తాగునీరు, ప్రతి వీధికి మెరుగైన రోడ్లు, శుభ్రమైన డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే తన లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు. ప్రజల సమస్యలే తన ప్రాధాన్యం, ప్రజల ఆశీస్సులే తన బలమని చెబుతున్నారు. సమస్యలను దూరం నుంచి చూసే నాయకుడు కాదు... సమస్య దగ్గరే ఆగిపోయే నాయకుడిగా ప్రజల మధ్య ఉండే ముదిగొండ సురేష్ యాదవ్‌కు 9వ వార్డు ప్రజలు విశేష మద్దతు ప్రకటిస్తున్నారు. ఒక అవకాశం ఇస్తే సేవ చేసి చూపిస్తాడన్న నమ్మకం ప్రజల్లో బలంగా వ్యక్తమవుతోంది.

# బోయిన్ చెరువులో గుర్రపు డెక్క తొలగించేలా వెంటనే చర్యలు తీసుకోవాలి

### - టిపిసీసీ ఉపాధ్యక్షుడు, బండి రమేష్ కి వినతి పత్రాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి, జనవరి 31 (ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్ పేట్ బోయిన్ చెరువులో గుర్రపు డెక్క పెరిగి దోమల సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కాంగ్రెస్ నాయకులు దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో స్థానికులు టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. గుర్రపు డెక్క పెరగడంతో సమీప కాలనీ లలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారనీ బండి రమేష్ దృష్టికి తీసుకు వచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఫాగింగ్ తో పాటు చెరువులో గుర్రపు డెక్క తొలగించేలా చర్యలు తీసుకుంటామని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ముస్తఫాలి, షహేన్షా, సలీం, సాబీర్, అస్లాం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా ఖండంలోని అతి పెద్ద జాతర సమ్మక్క, సారక్క

### -పాపిరెడ్డి నగర్ లోగల సమ్మక్క, సారక్కలను దర్శించుకున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ




**కూకట్ పల్లి, జనవరి 31(ప్రజా జ్యోతి) :** ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతర సమ్మక్క సారక్క జాతారని పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్‌పల్లి డివిజన్ ఆస్బెస్టాస్ కమాన్ వద్ద పాపిరెడ్డి నగర్ లో గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ లను పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి శాసనసభ్యులు ఆరేకేపూరి గాంధీ, స్థానిక 248 వెంకటేశ్వర్ నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంధం రాములు, చిరుమర్తి రాజు, చర్ల రామకృష్ణారెడ్డి, మహేష్ గౌడ్, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, అక్కిరెడ్డి, బాల నర్సయ్య, శ్రీకాంత్ గంగుల రాజిరెడ్డి, వావిల్ల బుగ్గయ్య, బాలు యాదవ్, శ్రీధర్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, బాలు, కిషోర్, కిరణ్ రాజేష్, సుధాకర్, టీవీ పద్మ, శోభ రెడ్డి, పద్మ, వెంకటలక్ష్మి, లతా, కవిత, రజిని, ప్రకాష్, వెంకటేష్‌మేస్త్రీ, ప్రభాకర్, ఇతర కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 169వ వారం అన్నదానం

### - హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్





**శేరిలింగంపల్లి,జనవరి 31 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 169వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్, కొండా ప్రియాంక పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 2900 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. హోప్ చైర్మన్ విజయ్కుమార్ అభిమానూలు అన్నదాన కార్యక్రమంలొ పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 31 (ప్రజా జ్యోతి):** ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత లక్ష్యం మేరకు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం ప్రత్యేక ఇంటెన్సివ్ పునఃపరిశీలన (ఎస్ఆర్ఐ) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ పురోగతిపై రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారుల పనితీరుపై సమీక్ష నిర్వహించి, ఫిబ్రవరి నెలలోనే మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడిన కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లాలో బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 61 శాతం మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. పట్టణ, గ్రామ స్థాయిల్లో బూత్ స్థాయి అధికారులు మరింత చురుగ్గా పనిచేస్తే మిగిలిన మ్యాపింగ్ త్వరగా పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే 6, 7, 8 ఫారాలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తహసిల్దార్లు లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వరి, విజయ్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో అతిరుద్ర మహాయాగంలో పాల్గొన్న డా. మెతుకు ఆనంద్





**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 31(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న అతిరుద్ర మహాయాగం పూజా కార్యక్రమంలో శనివారం వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, మహాయాగం విజయవంతంగా పూర్తవాలని ఆకాంక్షించారు. ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి, సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు అనంత్ రెడ్డి, గోపాల్, మేక చంద్రశేఖర్ రెడ్డి, భరత్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**వికారాబాద్, జనవరి 31(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన గుడ్ల బాలయ్య అల్లుడు గుడ్ల అశోక్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో గుడ్ల అశోక్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సకల ప్రాణులకు నీరే ప్రాణాధారం

**- వెల్చల్ గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్.**



**మోమినిపేట జనవరి 31. ప్రజా జ్యోతి )** ప్రపంచంలో సకల ప్రాణులకు నీరే జీవనాధారం, విద్యార్థులకోసం వాటర్ ప్యూరిఫైయర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, వెల్చల్ గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ అన్నారు. శనివారం మోమినిపేట మండల పరిధిలోని వెల్చల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐలెన్స్ టెక్నీషియన్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కుమార్ పాఠశాల విద్యార్థుల కోసం వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వల్ల గ్రామస్తుల అందరి తరపున వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఐ లెన్స్ టెక్నాలజీస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కుమార్, పప్పు స్వామి, సి ఎస్ ఆర్ టీం లీడర్ రాందాస్ పల్లి మనోహర్, పాఠశాల పూర్వ విద్యార్థులు, మురళి ఐ లెన్స్ వాలంటీర్స్ వారు విద్యార్థులకు తాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు, వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం నిజంగా సంతోషించదగ్గ విషయం అన్నారు. అనంతరం టీం వాలంటీర్స్ ను,శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉప సర్పంచ్ రాజల రమేష్, మధుసూదన్ రెడ్డి, సంజీవరెడ్డి, దామోదర్ సాగర్, కంఠం ప్రభు సాగర్, సుధాకర్ రెడ్డి, విజేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో కల్తీ కోవా కలకలం

**-నిల్వ స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీస్ ల దాడి**

**--ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**

**-వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్.**

**తాండూరు జనవరి 31 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలో కల్తీ కోవా స్థావరంపై జిల్లా టాస్క్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇట్టి దాడులలో సుమారు 120 కిలోల కల్తీ కోవాను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా ఒక్కప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎండీ అన్వర్ పాషా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ కోవాను తయారు విక్రయాలు జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం ప్రకారం దాడులు నిర్వహించడంతో బయటపడినట్లు చెప్పారు. వివరాల్లోకి వెళ్ళితే తాండూరు పట్టణంలో కొందరు వ్యక్తులు కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అందులో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రకాష్ విష్ణు, హైదరాబాద్ చాంద్రాయణగుట్టకు చెందిన మొహమ్మద్ సల్మాన్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్న



120కిలోల కల్తీ కోవాను సీజ్ చేసినట్లు చెప్పారు. కల్తీ ఆహార పదార్థాలు తయారుచేసి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదుపులోకి తీసుకున్న నిందితులను పూర్తిస్థాయిలో విచారించిన జరిపి చట్టపరమైన చర్యల నిమిత్తం తాండూరు పోలీసులకు అప్పగించినట్లు చెప్పారు. ఈ ఘటనపై తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

## మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై పోలీసులతో జిల్లా ఎస్పీ ఆన్లైన్ ఓరియంటేషన్




**వికారాబాద్ ప్రతినిధి,జనవరి 31(ప్రజా జ్యోతి):** జిల్లాలో జరగనున్న మునిసిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసు యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జిల్లా పోలీస్ అధికారులతో ఆన్లైన్ ఓరియంటేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలను గుర్తించి అదనపు బలగాలను మోహరించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. గత ఎన్నికల అనుభవం, భౌగోళిక పరిస్థితులు, ఓటర్ల వివరాల ఆధారంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే బైండోవర్ చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే ఎన్నికలను ప్రభావితం చేసే అక్రమ మద్యం రవాణా, నగదు, ఉచితాల పంపిణీని కట్టడి చేయాలని, లైసెన్సు ఆయుధాలను డిపాజిట్ చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించి భరోసా కల్పించాలని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గడిసింగాపూర్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఇద్దరు యువకులు మృతి... మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

**పరిగి, జనవరి 31(ప్రజా జ్యోతి):** పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గడిసింగాపూర్ గ్రామ శివారులో శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అతివేగం, అజాగ్రత్తే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... చౌడూర్ భీమయ్య (55) అనే వ్యక్తి గడిసింగాపూర్ శివారులోని ఓ ఫామ్ హౌస్‌లో నివసిస్తున్న తన కూతురు, అల్లుడిని చూసేందుకు మూడు రోజుల క్రితం అక్కడికి వెళ్లాడు. శనివారం తెల్లవారుజామున భీమయ్య రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా, పరిగి వైపు నుంచి అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న బ్యాగరి శివ (21) కు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న ఎన్నపల్లి ప్రవీణ్ కుమార్ (21) ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, ఉదయం 10.20 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందాడు. అదే వాహనంపై ప్రయాణిస్తున్న కుమారి నర్మద (19) తీవ్రంగా గాయపడగా, ఆమె ప్రస్తుతం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ప్రమాదంలో గాయపడిన ఫిర్యాదుదారు చౌడూర్ భీమయ్యను వికారాబాద్‌లోని మహావీర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారిని అంబులెన్స్‌లో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు పంపించారు. ఈ ఘటనపై పరిగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే సీఎం కఫ్ పోటీలు

**-ఎంపీడీవో విశ్వప్రసాద్**

**-తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి**

**తాండూరు జనవరి 31 ప్రజా జ్యోతి :-** గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను వెలికి తీయడం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తాండూర్ ఎంపీడీవో విశ్వప్రసాద్, తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన క్రీడ పోటీలలో కరన్ కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి సాధించగా ద్వితీయ బహుమతి తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు సొంతం చేసుకున్నట్లు చెప్పారు. వాలీబాల్ పోటీలలో మల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించగా ద్వితీయ బహుమతి తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు సొంతం చేసుకున్నట్లు చెప్పారు. అనంతరం మల్కాపూర్ సర్పంచ్ పండరి, జినుగుర్తి సర్పంచ్ శరణ్, ఉపాధ్యాయులు జొన్నల వినోద్, పురుషోత్తం రెడ్డి,రవీందర్, రామ్ నర్సిరెడ్డి, జైపాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ యాదగిరి, పలువు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# సీఎం కప్ వాలీబాల్ 2026 ఎడిషన్ 2 టోర్నమెంట్ విజేతలుగా మైలారం గ్రామ యువకులు

**- ఉత్కంఠభరిత ఫైనల్లో అద్భుత ప్రదర్శనతో కప్ కైవసం.**




**ధారూర్ జనవరి 31(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని మైలారం గ్రామ యువకులు సీఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచి గ్రామానికి ఘనవిజయం అందించారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు జట్లను ఓడించి, ఫైనల్ మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కప్‌ను కైవసం చేసుకున్నారు. టోర్నమెంట్ ప్రారంభం నుంచి చివరి వరకు మైలారం జట్టు క్రమశిక్షణ,సమన్వయం, క్రీడా నైపుణ్యాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్‌లో ఆటగాళ్ల వేగవంతమైన సర్వీస్‌లు శక్తివంతమైన స్మాష్‌లు కచ్చితమైన డిఫెన్స్ ప్రత్యర్థి జట్టును కట్టడి చేశాయి. ఈ విజయం మైలారం గ్రామ యువతలో క్రీడలపై ఉన్న ఆసక్తిని ప్రతిబింబించడమే కాకుండా గ్రామానికి మంచి గుర్తింపు తెచ్చిందని గ్రామ పెద్దలు తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. విజయం సాధించిన అనంతరం గ్రామంలో యువకులకు ఘన స్వాగతం లభించింది. గ్రామ ప్రజలు క్రీడాభిమానులు జట్టు సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయిలోనూ మైలారం యువకులు మెరుగైన ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎంపీడీవో నర్సింలు ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి. పీటీలు విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# కందులతో కళకళలాడిన ధారూర్ మార్కెట్

**- క్వింటాలకు 8570 పలకడంతో రైతుల్లో ఆనందం.**
**- మార్కెట్ కమిటీ అధికారి సిద్ధమ్మ**



**ధారూర్ జనవరి 31(ప్రజా జ్యోతి)** ధారూర్ మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల రాకతో మార్కెట్ కళకళలాడుతోంది. ఇటీవల కందులకు మంచి డిమాండ్ ఉండటంతో ఎక్కువ ధర పలకడం రైతులకు ఆనందాన్ని కలిగిస్తోందని మార్కెట్ కమిటీ అధికారి సిద్ధమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...నాణ్యమైన కందులకు వ్యాపారుల నుంచి పోటీగా బిడ్డింగ్ జరగడంతో ధరలు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర క్వింటాలుకు గరిష్ట ధర 8570.8000 కనిష్ట ధరలభించడం వల్ల రైతులకు ఆర్థికంగా ఊరట కలిగిందన్నారు. మార్కెట్ యార్డులో తూకం చెల్లింపులు రవాణా ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు తమ పంటను శుభ్రంగా తీసుకొస్తే మరింత మంచి ధర లభించే అవకాశముందని సూచించారు. కందుల మార్కెట్ జోరుగా సాగుతుండటంతో రాబోయే రోజుల్లో కూడా ధరలు స్థిరంగా కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం కప్ 2025 క్రీడలను ప్రారంభించిన యాలాల్లో ప్రారంభించిన యాలల ఎంపీడీవో శ్రీ నిజ

**యాలాల్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి** సీఎం కప్ 2025 క్రీడలను ప్రారంభించిన యాలాల లో ప్రారంభించిన యాలాల ఎంపిడిఓ శ్రీనిజ యాలాల్ సీఎం కప్ 2025 పోటీలను శనివారం ప్రారంభించిన యాలాల మండలం అభివృద్ధి అధికారి శ్రీనిజ ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించి వారు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో తెలంగాణ సీఎం ఈ పోటీలను నిర్వహిస్తున్నారని ఆటల్లో గెలుపు ఓటములు సహజమని కావున అందరూ ఉత్సాహంగా పాల్గొని జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని పాల్గొన్న పెద్దలు ఆకాంక్షించారు ఈ కార్యక్రమానికి యాలాల ఎంపీడీవో అధ్యక్షత వహించారు వీరితోపాటు యాలాల తహసిల్దార్ వెంకట్ స్వామి సర్పంచ్ శివయ్య యలాల్ ఎస్సై విటల్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్రామేశ్వర్ పాఠశాల పిడి రాజశేఖర్ హరికృష్ణ భాస్కర్ గఫర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పోటీలలో పాల్గొనే వివిధ పాఠశాల విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు



# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎంపీడీవో రాములు

**బంట్వారం,జనవరి 31(ప్రజా జ్యోతి):** క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీడీవో రాములు అన్నారు, శనివారం మండల కేంద్రంలోని మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,,, క్రీడల ద్వారా శరీర దృఢత్వంతో పాటుగా సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకున్న వారవుతారనీ సూచించారు, అనంతరం క్రీడల్లో గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, ఎంఈఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి గోపాల్, ఉపాధ్యాయులు పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిసిఎం తాండ గ్రామపంచాయతీలో మైసమ్మ.మాణిక్యేశ్వరి మాత వార్షికోత్సవాలు.

**- గ్రామ సర్పంచ్ బాలు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి.**



**ధారూర్ జనవరి 31(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని పిసిఎం తాండ గ్రామ పంచాయతీలో కొలువైనా గ్రామ దేవతలు మైసమ్మ,మాణిక్యేశ్వరి మాతల వార్షికోత్స వాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్త య్యా యని గ్రామ సర్పంచ్ బాలు నాయక్ తెలిపారు. ఈ వార్షికోత్స వాలను భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు. యువత. ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామ శ్రేయస్సు ప్రజల ఆరోగ్యం. పంటల సమృద్ధి కోసం ఈ ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యత కలవని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలు నాయక్ మాట్లాడుతూ... మైసమ్మ. మాణిక్యేశ్వరి మాతల కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరికీ శాంతి సౌఖ్యం కలగాలని ఆకాంక్షిస్తూ ఈ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నాం. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలి అని కోరారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు బోనాలు ఉంటాయని ఆయన తెలిపారు.

## ముస్లింలకు పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి.

**- బిఆర్ఎస్ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలి.**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి దావూద్.**



**ధారూర్ జనవరి 31(ప్రజా జ్యోతి)** ముస్లిం సమాజాన్ని కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి దావూద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగం సమానత్వాన్ని బోధి. స్తే ప్రజాప్రతినిధిగా ఉండి ఒక వర్గాన్ని అవమానించే వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో విభేదాలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళనలు చేపడతామని అన్నారు.

# పరిగి మున్సిపాలిటీలో నామినేషన్ల పరిశీలన పూర్తి

**105 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు**

**పరిగి, జనవరి 31(ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పరిగి మున్సిపాలిటీలో వార్డు సభ్యుల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శనివారం పూర్తయ్యింది. పరిగి మున్సిపాలిటీకి సంబంధించిన నామినేషన్లను సహాయ జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. పరిగి మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా, వీటికి గాను 158 నామినేషన్లు దాఖలయ్యాయి. పరిశీలన అనంతరం 1 నామినేషన్ తిరస్కరించబడగా, 105 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీ లతోపాటు ఇతర రాష్ట్రాల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, అలాగే ఇతర నమోదు చేసిన రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒక్కో అభ్యర్థి ఎన్ని సెట్ల నామినేషన్లు దాఖలు చేసినా, చెల్లుబాటు అయిన అభ్యర్థుల సంఖ్యను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. నామినేషన్ల పరిశీలన ప్రశాంతంగా జరిగిందని, ఎన్నికల నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని సహాయ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. పరిగి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో సీపీఐ (యం) 2, బీఆర్ఎస్ 42, కాంగ్రెస్ 27, బీజేపీ 22, స్వతంత్రులుగా 11 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

